# STUAP

## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

## The State Teachers' Union, Andhra Pradesh

STU

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# నూతన పెన్షన్ స్కీమ్‌విధానంలో I-PIN తిరిగి పొందుటపై వివరణ


**కూర్పు:** శ్రీ డి. దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9949407437.

శ్రీ షేక్ మహామ్మద్ రఫీ, సె.గ్రే.టీ. . మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా) పిడుగురాళ్ళ-522413, గుంటూరు జిల్లా.9290794844


జి.ఓ.నెం.653,654,655,తేది.22-09-2004 ప్రకారంగా ది.01-09-2004 తదుపరి ఉద్యోగంలోకి చేరిన వారు ఈ నూతన పెన్షన్ విధానంలోకి రావడం తెలిసినదే. సి.పి.యస్. వర్తించే ప్రతి ఉపాధ్యాయుడు విధులలో చేరిన వెంటనే ట్రెజరీ ఐ.డి. నెంబరు పొందిన వెంటనే Govt. Memo No.F2/13188/2013,Dt.08-02-2018 of DTA, AP, Amaravathi వారి సూచనల ప్రకారంగా రివైజ్డ్ చేయబడినCSRF (COMMON Subscriber Registration Form) ద్వారాS5,S6 Covering Letterతో PRAN A/C. No. కోసం Facility Centres కు సంబంధిత నోడల్ అధికారుల ద్వారా (DDO /STO) పంపుకొని మాత్రమే PRAN KIT విధిగా పొందవలెను.

ఈ ప్రాన్ అకౌంటు కేటాయింపు . సందర్భంలో ఉద్యోగియొక్క కంట్రిబ్యూషన్‌కుచెందిన వివరాలు చూచుకొనుటకు ప్రధానంగా I-PIN & T-PIN ను కూడా సప్లయి చేస్తారు. ఈ **I-PIN** ద్వారా [www.npscra.nsdl.co.in](http://www.npscra.nsdl.co.in) & [www.cra-nsdl.com](http://www.cra-nsdl.com) వెబ్‌సైట్ లోకి వెళ్ళి, పాస్‌వర్డ్‌ను మార్చుకొని కావలసిన వ్యక్తిగత ఆర్థిక పరమైన వివరాలు పొందవచ్చును. ఈచర్యలో భాగంగా **I-PIN** పాస్‌వర్డ్ పూర్తిగా మరిచి పోయిన సందర్భంలో యస్-2 ఫారము నింపి సంబంధిత అధికారుల ద్వారా తిరిగి పొందవచ్చు. కాని ఈమధ్య కాలంలో **RE-I-PIN PASSWORD** తిరిగి పొందుటకుగాను మనమే వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌ద్వారా INSTANT SET / RE-SET PASSWORD అను ఆప్షన్ ద్వారా పొందే అవకాశాన్ని వెబ్‌సైట్ నందు ఏర్పాటు చేశారు. దీని కొరకు ప్రత్యేకంగా యస్-2 ఫారము అవసరము లేదని ముఖ్యంగా గమనించాలి.**ఐ-పిన్ రీ-పాస్‌వర్డ్** పొందు నిమితంలో మనము మొదటిగా రిజిష్టరు కాబడిన మొబైల్ నెంబరు మాత్రమే వినియోగించాలి. లేని యెడల నోడల్ ఆఫీసర్సు ద్వారా పొందు అవకాశము కలదు.

కావున క్రింద తెలుపబడిన సోపానాలు ప్రకారంగా మనకు కావలసిన. **ఐ-పిన్ రీ-పాస్‌వర్డ్** ను తిరిగి సులభంగా పొందవచ్చును.

### సోపానము -1 :

ముందుగా పై తెలుపబడిన వెబ్‌సైట్ [www.cra-nsdl.com](http://www.cra-nsdl.com) ద్వారా సబ్‌స్క్రైబర్ విండో లోని Forget Password అనే ఆప్షన్‌లోకి క్లిక్ చేయగా, తదుపరి వెంటనే Instant Set / Re-Set Password Button Option వచ్చును. ఈ ఆప్షన్‌ను క్లిక్ చేయండి. ఈ విధంగా క్లిక్ చేయగా క్రింద తెలుపబడిన ప్రకారంగా మనము పూరించవలసిన ఖాళీ బాక్సులు వచ్చును. దీని యందు వివరాలను నింపి సబ్‌మిట్ చేయగా రిజిష్టరు కాబడిన మొబైల్‌కు మాత్రమే **OTP నెంబరు వచ్చును. పై విధంగా ఆన్‌లైన్‌లో రిజిష్టరు కాబడిన మొబైల్ లేకుంటే** **Go to Nodal Officer** Option click చేసి మాత్రమే నోడల్ అధికారుల ద్వారానే **RE-I-PIN PASSWORD** పొందవలసి యుంటుందని గమనించాలి.

+Generate Password :

Re-Set I-Pin Via.,: ○ Nodal Officer ○ Generate OTP

***PRAN Account No.** [ ]

***Date of Birth:** [ ] ( dd/mm/yy)

*New Pass word: [ ] *Confirm Password: [ ]

[Submit] [Reset]

**సోపానము -2 :**

పై విధంగా మొబైల్‌కు వచ్చిన నెంబరును క్రింద తెలుపబడిన ప్రకారంగా నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి.

Mobile: xxxxxx6128 Enter OTP: [ ]

**సోపానము -3 :**

పైవిధంగా నమోదు చేసి సబ్‌మిట్ చేయగానే **రీ-సెట్ ఐ-పిన్ సక్సెస్‌ఫుల్** అయినట్లు క్రిందవిధంగాసమాచారము వచ్చును.

**Set / Reset Password:**

**Acknowledgement No.** :____________________________

**Used I.D PRAN NO.** :____________________________

**D.O.B** :____________________________

**Captured Timestamp** :____________________________

**సోపానము -4 :**

మరలా మనము సబ్‌స్క్రైబర్ విండోలోకి వెళ్ళి క్రింద తెలుపబడిన ప్రకారంగా యూజర్ ఐ.డి.గా ప్రాన్ నెంబరును మరియు సోపానము-1 నందు చేయబడిన పాస్‌వర్డ్‌ను నమోదు చేసి సబ్‌మిట్ ఆప్షన్ క్లిక్ చేయవలెను.

User I.D: [ ] Password: [ ] [Submit]

**సోపానము -5 :**

పై విధంగా సబ్‌మిట్ చేయగానే మెయిన్ వెబ్‌సైట్ వచ్చును. దీని లోని Password Management Option లోని పాస్‌వర్డ్ మార్చుకొనే ఆప్షన్ ఉంటుంది. దీని ద్వారా పాస్‌వర్డ్‌ను మనకు గుర్తుండే విధంగా క్రొత్త పాస్‌వర్డ్‌ను నమోదు చేసుకొని మార్చుకొని భవిష్యత్తులో వార్షిక సంవత్సరంలోని ఆర్థిక, ఇతర సమాచారం కొరకు ఉపయోగించుకొనవలెను.

**Change Pass word**

Current Password: [ ] New Password: [ ]

Confirm Password: [ ] [Submit.]

**సోపానము -6 :**

పై విధంగా మార్చుకొనిన క్రొత్త పాస్‌వర్డ్ ద్వారానే చివరిగా సబ్‌స్క్రైబర్ ఫారములోనికి వెళ్ళి క్రింద తెలుపబడిన ప్రకారంగా ఆప్షన్స్ పూర్తి చేసి సబ్‌మిట్ చేయగా మన యొక్క ప్రాన్ అకౌంటుకు చెందిన కంట్రిబ్యూషన్ వివరాలను Transaction Statement మనకు కావలసిన సం॥లకు చెందిన వివరాలను పొందవచ్చును.

User I.D: [ ] Password: [ ] [Submit]

పై విధంగా తెలుపబడిన సోపానాల ద్వారా మనము యస్-2 ఫారముతో సంబంధం లేకుండానే మరియు నోడల్ అధికారులు (DDO/STO/DTO)తో సంబంధం లేకుండానే ఇన్‌స్టాంట్‌గా ఐ-పిన్‌ను తిరిగి పొందు అవకాశమును నూతన పెన్షన్ స్కీము ఉద్యోగులు ఉపయోగించుకొనగలరు. దీనిని బట్టి ప్రతి యన్.పి.యస్.ఉద్యోగికి **కనీస కంప్యూటర్ పరిజ్ఞానం** తప్పనిసరి.

**గమనిక:** ప్రాన్ అకౌంటులోని వివరాలు మార్చుకొనుటకు మరియు డూప్లికేట్ ప్రాన్ కార్డును పొందుటకు తప్పనిసరిగా యస్-2 ఫారము ద్వారానే చేయాలని గమనించాలి.మరియు ఎప్పటి కప్పుడు యన్.యస్.డి.యల్. వారి యొక్క సూచనలు పాటించి,సమస్యలు లేకుండా ఇతరులకు సహాయం చేసే వారిగా ఒకరికి మరొకరము ఉండాలనేది మా యొక్క ఆకాంక్ష.

*రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్,గుంటూరు జిల్లా వారియొక్క అభినందనలతో...* Ratnam-Rafi